


# సూర్య అన్నమయ్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సోమవారం | 16 జూన్ 2025

పేజీలు 8


# ఆ కార్యాలయంలో ఆ ఉద్యోగే "కీ"లకం





- పని జరగాలంటే అతనిని ప్రసన్నం చేసుకోవాల్సిందే,,,
- 12 సంవత్సరాలుగా తిష్టవేసి చక్రం తిప్పుతున్న వైనం
- ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అయినా ఆయన చెప్తేనే రిజిస్ట్రేషన్,,
- శాశ్వత ఉద్యోగులు కన్న అతని పెత్తనం ఎక్కువ.
- సబ్ రిజిస్ట్రార్ లది ఏముంది నేను చెపితే పని అయిపోయి నట్లె అంటున్న ఆ ఉద్యోగి
- రిజిస్ట్రేషన్ వచ్చిన వారి నుండి డబుల్ వసూలు పని పూర్తి.
- పదికి యాభై వసూలు అయోమయంలో ప్రజలు



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి గత 12 సంవత్సరాలుగా ఈ కార్యాలయంలో తనదైన ముద్రవేసుకుని వచ్చిన అధికారు లకు తాళాలు అందిస్తూ తాను తెచ్చిన ఫైలు మాత్రమే త్వరితగతిన పనులు పూర్తయ్యే విధంగా జరుపుకుంటూ ప్రజలదగ్గర కమిషన్ల వసూలు చేసుకోవడం మామూలైంది అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోనికి వెళితే రాజంపేట సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు ఔట్సోర్సింగ్ పద్ధతి లో పని చేస్తున్న ఉద్యోగి గత 12 సంవత్సరాలగా ఇదే కార్యాలయంలో తన కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు . ప్రజలు ఎవరైనా సరే రిజిస్టర్ కోసం లేక స్టాంపు ల కోసం నఖలు కోసం ఈ కార్యాలయం వస్తే ముందుగా ఆ ఉద్యోగాన్ని ప్రసన్నం చేసుకొని అతనికి ముడుపులు చెల్లిస్తే కానీ పనులు పరితగతిన జరిగే పరిస్థితి లేదని ఇక్కడికి వచ్చిన కొందరు అంటున్నారు. తనకు ఇవ్వవలసిన కొడుకులు ఇస్తే పని ఒక రోజులో గంటల్లో పూర్తి చేస్తారని లేనిపక్షంలో భారమైన కూడా ఆ పనిని ముందుకు సాగకుండా పాపుతాడని కార్యాలయానికి వచ్చిన కొందరు తెలిపారు. శాశ్వత ఉద్యోగుల కన్నా ఇతని పెత్తనం ఈ కార్యాలయంలో ఎక్కువగా కనబడుతుంది అని ఏ పనైనా ఇతని ద్వారా రిజిస్టర్ దగ్గరకు వెళ్లాలా అని ఇతను అక్కడికి వచ్చినటువంటి వారితో చెప్పడం చూస్తుంటే ఇతని పెత్తనం ఎంత ఉందో అర్థం అయిపోతుంది. నా ద్వారా వెళితేనే మీ పని వీలైనంత తొందరగా పూర్తి అవుతుందని అలా కాదని మీరు నేరుగా వెళితే తిరిగి ఫైల్ నా దగ్గరికి రావడం జరుగుతుంది దానిని ఎలా ఆపాలో నాకు తెలుసు అన్న రీతిలో అక్కది వచ్చిన ప్రజలతో అతను మాట్లాడడం ఆశ్చర్యానికి లోను కలిగిస్తుంది. సబ్ రిజిస్టర్ నేను చెప్పిన ఫైలు పైనే మొదట అప్రూవల్ చేయడం జరుగుతుందని అలా కాదని మీరు నేరుగా వచ్చినా కూడా ఆ ఫైల్ అన్ని ఆగిపోవడం తథ్యం అని హెచ్చరించడం కూడా గమనించవచ్చు ఇది తెలియని కొంతమంది ప్రజలు తమ పని త్వరగా పూర్తిచేయాలని ఎక్కువ మొత్తంలో ఈ ఉద్యోగికి డబ్బులు చెల్లించడం కూడా మామూలు అయిపోయింది. ఇలాగా పది రూపాయలు పనికి వంద రూపాయలు ప్రజల నుండి వసూలు చేస్తున్న ఈ ఉద్యోగి విషయం సబ్ రిజిస్టర్ కు తెలియదా అని కొంతమంది, తెలిసినా కూడా వారి మధ్య లావాదేవీలు ఉండడం వల్ల మిగతా 2లో

# పెద్దా ఆసుపత్రికీ పెద్ద సమస్య




**రాజంపేట ,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం లో ఏరియా ఆస్పత్రికి జ్వరం వచ్చింది. రాజంపేట పార్లమెంటు స్థానంలో వంద పడకల ఆసుపత్రిలో ప్రమాదవశాత్తు మరణించి మృతదేహం వస్తే కనీసం మృతదేహాన్ని భద్రపరిచే ఫ్రీజర్ లేకపోవడం ఎంతో బాధాకరం. ఇప్పటికీ రాజంపేట ఏరియా ఆసుపత్రిలో దాదాపు రెండు మూడు నెలల నుంచి ఫ్రీజర్ లేకుండ చనిపోయిన రక్తసంబంధికుల వద్ద నుంచే వారి సొంత ఖర్చులతో తెప్పించుకోవాలని ఆసుపత్రి సిబ్బంది చెప్పడం గమనార్హం. దీనిపై ఆసుపత్రి సిబ్బందిని ఎన్నిసార్లు వివరణ అడిగినప్పటికీ వారి నుంచి వచ్చే సమాధానం చేపిస్తున్నాం కానీ సరిగా పని చేయట్లేదు అనే వివరణ రావడం శర మామూలు అయిపోయింది. కొన్నిసార్లు ఫ్రీజర్ బాక్స్ యజమానులు ఆసుపత్రికి ఫ్రీజర్ ఇవ్వలేం అని చెప్పడంతో వారి బాధ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి. దీనిపైన అధికారులు స్పందించి త్వరలో ఫ్రీజర్ బాక్స్ అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

# పేద విద్యార్థులకు పట్టంకట్టిన తల్లికి వందనం

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**-తల్లికి వందనం పథకం విజయవంతం**

**- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం, భారీ కేక్ కట్**

**రాయచోటి,మేజర్ న్యూస్:** పేద విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన ఆదారంగా నిలిచిన తల్లికి వందనం పథకం విజయవంతంగా అమలవుతున్న సందర్భంగా రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఆదివారం నాడు లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి పాలాభిషేకం మిగతా 2లో





## విశ్వ హిందూ పరిషత్‌లో నూతన కమిటీ ఎంపిక

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరులో విశ్వహిందూ పరిషత్ కోడూరు ప్రఖండ నెలవారి సమావేశం శ్రీ శ్రీమద్విరాట్ వీరబ్రహ్మం స్వామి వారి గుడిలో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రఖండ కార్యదర్శి ఉమ్మల రాజు సురేష్ రాజు, జిల్లా సహకార్యదర్శి సుగవాసి మల్లికార్జున జిల్లా సత్సంగ ప్రముఖ్ ధర్మి వెంకటరెడ్డి నూతన కమిటీని ప్రకటించారు. ప్రఖండ అధ్యక్షునిగా పులపుత్తూరి సుదర్శన్ రెడ్డి సహకార దర్శిగా సోడిశెట్టి మణి సత్సంగ ప్రముఖ సుదర్శన్ వర్మ దుర్గా వాహినిగా కుప్పాల మైత్రి ఓబులవారి పల్లె ఖండ అధ్యక్షులుగా ధనంజయ్ రైల్వే కోడూరు అధ్యక్షులుగా వాకచర్ల మహేష్ లు నియమించిందని ఉమ్మల రాజు సురేష్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ హిందూ జాతీయ సంస్థల యొక్క గొడుగు సంఘ్ పరివారకు చెందినదని ఆయన అన్నారు. హిందూ దేవాలయాల పునరుద్ధరణలో ప్రముఖ పాత్ర వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ పరిషత్ ను వి హెచ్ పి అని కూడా పిలుస్తారని ఆయన అన్నారు. వీరు అనేక సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యా క్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## తల్లికి వందనం పథకం - ఆధార్-బ్యాంక్ ఖాతా లింకింగ్ 16 చివరి తేదీ

**రాయచోటి, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం కింద ఎస్సీ మరియు ఎస్టీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడానికి, వారి ఆధార్ నంబర్లు వారి బ్యాంక్ ఖాతాలతో అనుసంధానించడం తప్పనిసరి. ఇప్పటికీ ఇంకా అన్నమయ్య జిల్లా నందు 9వ తరగతి మరియు 10వ తరగతి విద్యార్థులు 166 మంది, 1554 మంది ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల ఆధార్-బ్యాంక్ ఖాతా లింకింగ్ పూర్తి కాలేదని అన్నమయ్య జిల్లా, జిల్లా షెడ్యూల్డ్ కుల సంక్షేమ %డ% సాధికారిత అధికారి, శ్రీమతి బి.రాధిక తెలిపియున్నారు. తల్లికి వందనం పథకం క్రింద మంజూరు కాని విద్యార్థుల వివరములు సంబందిత సచివాలయం నందు తెలుపడంజరిగినది. కావున వెంటనే ఆధార్ మరియు బ్యాంక్ ఖాతా అనుసంధానించు ప్రక్రియ తక్షణమే పూర్తిచేయవలసినదిగా, విద్యార్థి ఆధార్ నంబర్‌ను బ్యాంక్ ఖాతాతో NPCI మ్యాపింగ్ చేయించాలి. NPCI మ్యాపింగ్ కాని వారు పోస్ట్ ఆఫీస్ నందు అకౌంట్ ఓపెన్ చేసుకొని సంబందిత సచివాలయము నందు 16.06.2025 వ తేదీలోపు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

## అన్నదాత సుఖీభవకు ఈకేవైసీ తప్పనిసరి

**చిట్వేల్,మేజర్ న్యూస్:** అన్నదాత సుఖీభవకు ఈకేవైసీ తప్పనిసరిగా చేపించుకోవాలని. హార్టికల్చర్ అధికారి నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆదివారం మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ లోపల ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని. అలా చేయించుకొని ఎడల ఈనెల 21వ తేదీ అన్నదాత సుఖీభవ డబ్బులు పడుతుందని. ఆ డబ్బులకు అనర్హులవుతారని వారు తెలియజేశారు. కావున ప్రతి ఒక్క రైతు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకుంటేనే, అన్నదాత సుఖీభవ పడుతుందని. వారు తెలియపరిచారు. సచివాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు అందుబాటులో ఉంటామని, వచ్చిన ప్రతి ఒక్క రైతుకు ఈకేవైసీ చేస్తామని. వారు తెలియపరచారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియం చేసుకోవాలని తెలియజేశారు.



## ఆ కార్యాలయంలో ఆ ఉద్యోగే "కీ"లకం




**(మొదటి పేజీ తరువాయి)** ఇతని గురించి పెద్దగా ఆలోచించడం లేదు అని మరి కొంతమంది, రాజకీయ పలుకుబడి ఉపయోగించుకొని ఇన్ని సంవత్సరాలుగా ఈ కార్యాలయంలో తన చేతివాటం ప్రదర్శిస్తున్నారు అందువల్ల ఆ వ్యక్తిని ఏ రిజిస్టర్ కూడా ఏమి అనలేని పరిస్థితి ఉందేమో అన్న సందేహం కూడా కలగక మానడం లేదు. ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి సబ్ రిజిస్టర్ ని శాసించడం అనేది ఇంతవరకు ఎక్కడా జరగలేదు. ఇతని ద్వారా సబ్ రిజిస్టర్ కూడా ముడుపులు అందుతున్నాయో..ఏమో..? అని రిజిస్ట్రేషన్ కు వచ్చిన ప్రజలు ఆలోచనలో పడ్డారు. నఖలు కు దరఖాస్తు చేయాలంటే ఉన్న చలానాకు రెండు రెట్లు అధికంగా ఆ ఉద్యోగి వసూలు చేస్తూ ఉండడం , అది నివారించాల్సిన అధికారి నిమ్మకు నీరే తిన్నట్లు చూస్తూ ఉండడం ప్రస్తుత పరిస్థితికి నిజమే ఎమో..? అన్న సందేహం కలగక మానదు. ఒక సాధారణ టెంపరరీ ఔట్సోర్సింగ్ లో ఉన్న ఉద్యోగి అక్కడ ఉన్న వారందరిపై పెత్తనం చేయడం అనేది సాధారణ ప్రజలకు ఎన్నో అనుమానాలకు తావిస్తుంది. వేచి చూడాలి అధికారులు ప్రజలకు జరుగుతున్న ఈ ఇబ్బందులు అరికట్టగలరో.. లేక సమస్యను గాలికి వదిలేస్తారో.. వేచి చూడాలి.

### ఇ.సి.కి వాళ్ళు అడిగిందే ఇస్తేనే

**- ప్రసాద్, నందలూరు**

రిజిస్టర్ అయిన నా భూమికి సంబంధించి ఇ. సి. మామూలుగా రూపాయలు 300 /- చలానా అయితే, నాకు 500 ఇస్తే వెంటనే వస్తుందని, లేకుంటే ఒక వారం తరువాత రావచ్చు అని చెప్పడం గమనార్హం.

### రిజిస్టర్ చేయించుకోవాలంటే చలానా కన్నా కమిషన్ ఎక్కువ

**-నరసింహులు, కుమ్మరపల్లి**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చలానా కన్నా కమిషన్ ఎక్కువ ఇవ్వవలసిన పరిస్థితి ఉందని అన్నారు. చలానా కట్టిన కూడా అంతే మొత్తం కమీషన్ ఇస్తేనే పనులు పూర్తి అయ్యింది అని అనడం చాలా సమస్య గా ఉన్న సమాధానం దొరకదు అని వాపోయారు.

## పేద విద్యార్థులకు పట్టంకట్టిన తల్లికి వందనం

**(మొదటి పేజీ తరువాయి)** నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి పథకం విజయాన్ని ప్రజలతో కలిసి జరుపుకున్నారు. పథకంతో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు తల్లుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నిధులు జమ అవడం విద్యలో వెలుగులు నింపిందని మంత్రి పేర్కొన్నారు. తల్లిని గౌరవించడం అనేది ఒక కుటుంబానికి మాత్రమే కాదు సమాజానికి పునాది. ఈ భావనతో తల్లికి వందనం పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభిం చారని," అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు, తల్లులు, విద్యార్థులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి ముఖాల్లో ఆనందం వెలుగులు కనిపించాయి.




## ది మొమోస్ హౌస్‌ను ప్రారంభించిన మంత్రి మండిపల్లి

**రాయచోటి,మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ లిమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలి ఆదివారం రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్, వినాయక నగర్ నందు ది మొమోస్ హౌస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హొటల్ యజమాని సయ్యద్ నిజాముద్దీన్ మరియు స్టాఫ్ అందరు మంత్రి కి పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## అర్జీలపై సమాచారం కొరకు మీకోసం 1100ను సంప్రదించగలరు

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి,మేజర్ న్యూస్:** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 16న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా లి%ఎవవనెశీయిఎ.ఖజూ.గ్రశీజ.ఱఅ%లి వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.



## కళా జ్యోతి జాతీయ పురస్కారాలు అందుకున్న పీలేరు వాసులు



**పీలేరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి చిత్తూరు జిల్లా కేంద్రంగా ఆదివారం జరిగిన కళా జ్యోతి జాతీయ పురస్కారాల ప్రధనోత్సవంలో పలువురు పీలేరు వాసులు అవార్డులను అందుకున్నారు. ఆదివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో భారతీయ తెలుగు రచయితల సమాఖ్య, ఎంవి కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో "తెలుగు తేజాలకు కళాభిషేకం" కళాకారుల సమ్మేళనం "కళాజ్యోతి జాతీయ పురస్కారాలు - 2025 కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ హాస్యనటుడు, నటకిరీటి రాజేంద్రప్రసాద్, సినీగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనవడు సుబ్రహ్మణ్యం శర్మ, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ప్రముఖ రచయిత, వక్త డాక్టర్ నారాయణస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ అధ్యక్షులు ఎంవి శ్రీధర్ రెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు మగ్రిపూడి దేవేంద్ర రావు కవులు, కళాకారులకు పురస్కారాల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పీలేరుకు చెందిన ప్రముఖ పద్య కవి జలకనూరి మురళీధర్రాజు, కవి సరస్వతి శ్రీరామరాజు, కళాకారుడు, ఉపాధ్యాయుడు బి. చంద్రశేఖర్, ప్రముఖ అంతర్జాతీయ బహుభాషా నాటక కళాకారుడు ఖాదర్ బాష షేక్, విశ్రాంత డిప్యూటీ తహశీల్దారు వెంకట శేషయ్యలు జాతీయ పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 250 మందికి పైగా కవులు, కళాకారులు పాల్గొన్నారు.

## మిట్స్ కళాశాలకు ప్రతిష్టాత్మక ఎఎఎ రేటింగ్స్

### - జాతీయస్థాయిలో 13వ ర్యాంకు కైవసం




**కురబలకోట,మేజర్ న్యూస్ :** ఇంజనీరింగ్ విద్యలో సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న అన్నమయ్య జిల్లా,కురబలకోట మండలం,అంగళ్లు వద్ద గల మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) జాతీయస్థాయిలో టాప్ - 20 కళాశాలల్లో ఒకటిగా (ఎ.ఎ.ఎ) రేటింగ్ లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఎన్.పీ.టి.ఈ.ఎల్ వారు ఆన్లైనులో జనవరి - ఏప్రిల్ 2025 సెషనులో నిర్వహించిన పరీక్షలలో కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు మొత్తం 7108 సర్టిఫికెట్ కోర్సులకు హాజరుకాగా అందులో 5747 ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో ఎన్.పీ.టీ.ఈ.ఎల్ సర్టిఫికెట్ ను పొందడమే కాక,200 మందికి గోల్డ్ రేటింగ్,సిల్వర్ 1191 మరియు ఎలైట్ 2419కి లభించిందని అంతేకాకుండా కళాశాలకు ఎఎఎ రేటింగుతోపాటు టాప్ 20లో మిట్స్ కళాశాల 13వ ర్యాంకుగా గుర్తింపును అందించినట్లు ఆయన అన్నారు.కళాశాలకు ఎన్.పీ.టీ.ఈ.ఎల్ అందించిన ఈ గుర్తింపుకు కృషి చేసిన విద్యార్థులు మరియు అధ్యాపకులు చేసిన కృషికి కళాశాల కరస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి మరియు మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల విద్యార్థులు,అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## లంకమల అటవీ సమస్యాత్మక ప్రదేశాలలో కూంబింగ్

**సిద్ధవటం మేజర్ న్యూస్:** లంకమల అభయారణ్యం లోని, సమస్యాత్మక, అటవీ ప్రదేశాలలో, కూంబింగ్, నిర్వహించినట్లు, సిద్ధవటం, రేంజర్, బి కళావతి తెలిపారు సిద్ధవటం అటవీ శాఖ కార్యాలయంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ, కడప, డీఎఫ్ఓ, వినీత్ కుమార్ ఆదేశాలతో ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని రోళ్ళబోడు, గొల్లపల్లి, సిద్ధవటం ఫారెస్ట్ బీట్లలో సమస్యాత్మక అనుమానిత అటవీ ప్రదేశాలలో కూమింగ్ నిర్వహించామన్నారు, అటవీ ప్రాంతంలోని సమీప గ్రామాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు, కనబడితే వెంటనే అటవీ శాఖ, అధికారులకు, సమాచారం తెలపాలన్నారు, అటవీ సంపద కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, ప్రపంచంలోనే అత్యంత, విలువైన ఎర్రచందనం, ఇతర దేశాలకు, తరలకుండా, కాపాడుకోవాల్సిన బాధ్యత, మనపై ఉందని, అటవీ ప్రాంతాలు ఆనుకొని, ఉన్న పంట పొలాల్లోకి, వన్యప్రాణులు సంచరిస్తే, ఎటువంటి ప్రాణహాని, తలపెట్టకుండా గ్రామస్తులు వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో, డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ఓబులేసు, ఫారెస్ట్ బీట్, సహాయ బీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వయోవృద్ధుల వేధింపులపై వెలుగు సంస్థలో అవగాహన సదస్సు

### - ఆలోచింపజేసిన ప్రముఖుల ప్రసంగాలు





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో ఆదివారం వయోవృద్ధుల వేధింపులపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లె ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.సుభాన్,సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ,రిటైర్డ్ ప్రొఫెసర్ కరెస్పాండంట్ బి.టి.కాలేజీ మునిరత్నమయ్య,డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డిస్ట్రిక్ట్ కోర్ట్ రాయచోటి ధనలక్ష్మి,మదనపల్లె కేజీఎన్ కూరగాయల మండీ దాదాపీర్ హాజరవ్వగా వృద్దులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.ముందుగా మునిరత్నమయ్య మాట్లాడుతూ వెలుగు వృద్ధాశ్రమంలోని వృద్దులు ఎంతో పుణ్యం చేసుకున్నారని,అయినవాళ్ళు కాదన్న కూడా అక్కున చేర్చుకున్నది ఈ వెలుగు సంస్థ అని కొనియాడారు.ఇక్కడ ఉన్న సిబ్బంది తమ సొంత తల్లిదండ్రులుగా చూసుకుంటున్నారని తెలిపారు.అనంతరం మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ వృద్దులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న తక్షణమే తెలియజేయాలని, మానసికంగానూ శారీరకంగాను ఇబ్బంది పడిన వెంటనే తెలియజేయాలని కోరారు.అలాగే ఆయుష్మాన్ అనే వృద్ధులకు ఉపయోగపడే కేంద్రం అందిస్తున్న సేవలను తెలియజేశారు.అనంతరం మదనపల్లె ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.సుభాన్ మాట్లాడుతూ వెలుగు సంస్థలో ఉన్న వృద్ధులందరిని వారి యోగ క్షేమాలను అడిగి మరి తెలుసుకున్నారు.ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని అందరికి తెలియజేశారు.ఎటువంటి న్యాయ సమస్యలకైనా న్యాయస్థానం ముందు తెలియజేయాలని వాటి యొక్క ప్రక్రియలను వివరించారు. అలాగే వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుచున్న కొందరి వృద్దులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని వాటికి పరిష్కారాన్ని తెలియజేశారు.తరువాత సీడబ్ల్యూసీ వారిచే వెలుగు ప్రత్యేక పాఠశాలలో ఆశ్రయం పొందుచున్న ఒక మానసిక రుగ్మతతో బాధపడుతున్న రేఖ అనే అమ్మాయి యొక్క సమస్యను విని ఆ సమస్య యొక్క పరిష్కారాన్ని తెలిపారు.ఇలా న్యాయం అవసరమైన వారికీ తమ సలహాలను,సూచనలను తెలియజేశారు.వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా మదనపల్లె ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.సుభాన్ని శాలువాతో సత్కరించి మొమెంటోను అందజేశారు. చివరగా కులమతాలకు అతీతంగా తిరుపతి ఏడుకొండల స్వామి నిత్యం అన్నదానానికి మదనపల్లె నుండి కూరగాలను ఉచిత పంపిణి చేస్తున్న కేజే మండీ దాదాపీరుని శాలువాతో సత్కరించి మొమెంటోను అందజేశారు.వృద్దులకు పాలు,బన్నులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనా కుమారి,సోషల్ వర్కర్ గీత,వార్డెన్ స్వీటీ,వృద్దులు,చిన్నారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పనిగంటల పెంపునకు వ్యతిరేకంగా జూన్ 20న నిరసన

### - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగుల,కార్మికుల పనిగంటల పెంపును ఏఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ఈ మేరకు జూన్ 20వ తేదీన నియోజకవర్గ,మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు,ధర్నాలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఉప ప్రధాన కార్యదర్శి సలీం బాషా కోరారు.ఆదివారం స్థానిక బి.కొత్తకోటలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సాంబశివ,సలీం బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు,కార్మికులు ఇకనుంచి 10 గంటల పనిచేయాలని క్యాబినెట్ తీర్మానం చేసి జీవో జారీ చేయటాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.రాష్ట్రస్థాయి కార్మిక సంఘాలతో ఆ అంశాల పట్ల చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలు సరైంది కాదని తప్పుపట్టారు.ప్రపంచవ్యాప్తంగా కార్మికుల పోరాటాల ఫలితంగానే 8 గంటల పనివిధానం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు.8 గంటల పనివిధానం అనేది శాస్త్రీయమైన ఆలోచన విధానమని ప్రభుత్వం పునరాలోచించాల్సిన అవసరం ఉందన్నారు.రోజుకి 24 గంటల్లో 8 గంటల పని,8 గంటల కుటుంబ సేవలు,8 గంటల నిద్ర అనేది ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించిన విజయమని ప్రభుత్వం గుర్తించాలన్నారు.ఏడాది గడిచిన తర్వాత సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన తల్లికి వందనం పథకాన్ని అమలు చేశామని ప్రభుత్వం గొప్పలు చెబుతుందని విమర్శించారు.వాస్తవానికి అర్హులందరికీ అందలేదన్నారు.12 వేల ఆదాయం పరిమితి పెట్టి,దిగువ ఆదాయం కలిగిన వారికి ఇచ్చామంటున్నారన్నారు. ప్రభుత్వ సర్వే లోపభోయిష్టంగా ఉందని,12 వేల ఆదాయం ఏపాటిదని,మరలా సర్వే చేసి అర్హులైన వారందరికీ తల్లికి వందనం పథకం అందజేయాలని కోరారు.ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీవో వలన కార్మికులకు ఉద్యోగులకు ఉద్యోగ అభద్రతాభావం,పని ప్రదేశాల్లో అభద్రతాభావం కూడా పెరిగిపోతుందన్నారు.మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం స్వాగతించవలసిన పథకమన్నారు.ఇందువల్ల ఆటో కార్మికులకు జీవనోపాధి సమస్య ఏర్పడుతుందన్నారు.వారిని కూడా అన్నివిధాల ఆదుకోవాలన్నారు.ఆశ,అంగన్వాడి స్కీమ్ వర్కర్లుకు శ్రమకు తగ్గ వేతనం లభించటం లేదన్నారు.పిల్లాపాపలతో కుటుంబాలను ఈదటం బహుకష్టంగా తయారైందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీం బాషా,ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ముభారక్,ఏఐటీయూసీ తంబళ్లపల్లి అద్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బాలకృష్ణ,గఫూర్, చౌకత్,శ్రీనివాసులు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**చిట్వేల్,మేజర్ న్యూస్:** చిట్వేల్ మండలం లోని సత్యమ్మ నగర్ నందు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడిన సత్యమ్మ తల్లి జాతరలో ఆదివారం ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొన్నారు.గ్రామస్తులు నాయకులకు ఘన స్వాగతం పలికారు. గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించి, భక్తులతో మమేకమై ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో గుత్తి నర్సింలు, మాదాసు నరసింహులు, ఏదోటి రాజశేఖర్ నాయుడు, చంగల్ రాయుడు యాదవ్, బొంతల నాగేశ్వర, మద్దూరు మన్మధ, రంగయ్య యాదవ్, సాయి, మాదాసు శివ, కూటమి నేతలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజలకు నమ్మక ద్రోహం చేస్తున్న కూటమి సర్కార్

– ఐదుకోట్ల మందిని మోసం చేసిన ఘనత సీఎం చంద్రబాబుదే – మదనపల్లె నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహ్మద్



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాదయినా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజలకు మోసం చేసిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్ ఆరోపించారు. అన్నమయ్య జిల్లా,రాయచోటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన ఐదు కోట్ల మందికి మోసం..జగన్ అంటే నమ్మకం..చంద్రబాబు అంటే మోసం పుస్తకావిష్కరణలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ కాస్తా సూపర్ ఫ్లాప్ అయిందని విమర్శలు గుప్పించారు.ముఖ్యంగా రైతులు,మహిళలు,యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు.రైతులు దయను స్దితిలో ఉన్నారని,పొగాకు, టమోటా,వరి, ఉద్యానవన పంటలు,మామిడి రైతాంగం గిట్టుబాటు ధరలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని, వాలంటీర్లను తొలగించడం ద్వారా ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.విద్య,వైద్యంపైన జగన్మోహన్ రెడ్డి పాలనలో ఎంతో శ్రద్ధ చూపించారని వెల్లడిం చారు. కూటమి పాలనలో ఏ ఒక్క సంక్షేమ,అభివృద్ధి పథకాలను అమలు చేయడం లేదని ముఖ్యంగా తల్లికి వందనం పథకంలో రూ.2 వేలు కోత పెట్టడం దుర్మార్గమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లకు ఇవ్వడం లేదని ఆరోపించారు.అన్నదాత సుఖీభవ ఎప్పుడూ అని నిలదీశారు.ఉచిత బస్సు పథకం అమలు చేయడానికి ఏడాది సరిపోలేదా అని ప్రశ్నించారు.చేతగాని కూటమి పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు.కూటమి ప్రభుత్వ ప్రజా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు.

## దూదేకుల కుల అభివృద్ధి, ఐక్యత కోసం పని చేద్దాం

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే లక్ష్యం




**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** దూదేకుల కుల అభివృద్ధి, ఐక్యత కోసం పాటుపడాలని నిర్వాహకులు గగ్గుటూరి హుమయున్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో దూదేకుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూదేకుల కుల అభివృద్ధి, సంక్షేమం, ఐక్యత కోసం ప్రత్యేకంగా దూదేకుల వికాసం కార్యక్రమం దూదేకుల కేర్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో దూదేకుల కేర్ ఫోర్స్ అనే మొబైల్ యాప్‌ను పరిచయం చేశారు. దుదేకుల సామాజిక, ఆర్థిక, విద్యా, ఆరోగ్య, ఉద్యోగ రంగాలలో ప్రగతికి తోడ్పడే ఉద్దేశంతో రూపొందించిన యాప్ ద్వారా దూదేకుల ప్రజలకు సమాచార సేవలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన, విద్యా, ఉపాధి అవకాశాలు, హక్కులపై అవగాహన, సమాజంలో ఐక్యత పెంపొందించే కార్యక్రమాలు అందుబాటులో ఉంటాయన్నారు.ఈ యాప్ ద్వారా దుదేకుల సమాజం మరింత అభివృద్ధి పథంలోకి వెళ్లాలని, అందరికి ప్రయోజనం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాం అన్నారు.దూదేకుల సమాజం కోసం ఇదొక ముఖ్యమైన అడుగు అని హెల్ప్ లైన్ నెంబర్ 9989624611 విడుదల చేశారు. ఈ సమావేశంలో నిర్వాహకులు గగ్గుటూరి హుమాయూన్, సుంకేసుల చిన్న బాషా, చప్పలి కేశవ, వి. పీరయ్య విజయవంతంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి పలువురు ముఖ్య నాయకులు, దూదేకుల కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కోడూరు విద్యార్థిని ఎస్.అఫ్రిన్‌ను అభినందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి,మేజర్‌న్యూస్ :** రైల్వే కొడూరుకుచెందిన ఎస్.అఫ్రిన్ సాయి డిగ్రీ కాలేజ్‌లో మొదటి సంవత్సరం చదువు తున్న విద్యార్థి స్కేటింగ్‌లో ప్రతిభ చూపి విశ్వవిద్యాలయ స్థాయిలో మూడో స్థానం (3వ ర్యాంక్) సాధించింది.ఈసందర్భంగారాష్ట్రరవాణా, యువజనక్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. యువతలో క్రీడా ప్రోత్సాహాన్ని పెంపొందించేందుకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

## శ్రీ గేవీ మాతమ్మ తల్లి తిరుణాల మహోత్సవంలో పాల్గొన్న మంత్రి



**సంబేపల్లి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిఆదివారంసంబేపల్లి మండలం,దేవపట్ల గ్రామం, రోడ్డు వారి గొల్లపల్లిలోశ్రీగేవిమాతమ్మతల్లి తిరుణాల సందర్భంగా టిడిపి నాయకుల గొల్లిగొర్ల. రెడ్డయ్య, గొలిగుర్ల. రామరాజుగోలిగుర్ల. యువరాజు ల ఆహ్వానం మేరకు విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగామంత్రిలకుగ్రామప్రజలు బాణాసంచాలతో, పూలబుకేలతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

చిక్కాల బాలాజీ రావు

**నందలూరు మేజర్‌న్యూస్:** మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి విద్యార్థి పట్టుదలతో బాగా చదివి జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ప్రముఖ రంగస్థల నటులు, నంది అవార్డు గ్రహీత, కళా బంధు చిక్కాల బాలాజీ రావు (ఆల్విన్ బాలాజీ) కోరారు. నేటి విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని అన్నారు. ఆయన సతీమణి స్వర్గీయ చిక్కాల జయలక్ష్మి గారి స్మృత్యర్థం ఏర్పాటు చేసిన చిక్కాల జయలక్ష్మి చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రతిభా నగదు పురస్కారాలను ఆదివారం ఉదయం స్థానిక గ్రంథాలయం నందు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టీయు ఏపీ రాష్ట్ర కన్వీనర్ అల్లం అశోక్ కుమార్ మాట్లాడుతూ కలలను కనడం గొప్ప కాదని, ఆ కలలను సాకారం చేసుకోవడానికి పట్టుదల, ఓర్పు తో కృషి చేసిన వారే విజేతలు అవుతారని, ఓటమిని అధిగమించి ధైర్యంగా ముందడుగు వేసిన వారే విజయాన్ని సొంతం చేసుకుంటారని అన్నారు. ఎస్టీయు మండల అధ్యక్షులు ఎస్ఎమ్డీ షఫీవుల్లా, జిల్లా నాయకులు చలపాటి నరసింహా రావు లు మాట్లాడుతూ నేటి విద్యార్థులు సెల్ ఫోన్ల కు దూరంగా ఉండాలని, చెడు స్నేహితులకు, చెడు అలవాట్లకు



దూరంగా ఉండాలని కోరారు. అనంతరం గత మార్చిలో నిర్వహించిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో ప్రభుత్వ సంస్థల్లో చదివి మండలస్థాయి లో అత్యధిక మార్కులు సాధించిన పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మణిదీప్ ( పదవ తరగతి) , ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి సాయి కీర్తన్ ( ఎమ్.పీ.సీ.) లకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు చొప్పున ప్రతిభా నగదు పురస్కారాలను చిక్కాల బాలాజీ రావు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు,పాల్గొన్నారు.

# మైక్ సెట్ వితరణ



**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** శ్రీ లక్ష్మీనరసింహస్వామి కోలాట బృందం ఎగువరెడ్డిపల్లి గ్రూప్ తరపున ఈరోజు టీచర్ మరియు కోలాట గురువు అయిన సివి రమణమూర్తి ఎగురెడ్డిపల్లి లో వెలసిన శ్రీ కోదండరామ స్వామి దేవాలయానికి దాదాపు 14000 రూపాయలు విలువ చేసే మైక్ సెట్‌నువితరణగాఇవ్వడం జరిగింది. కోలాట బృందం గ్రూప్ లీడర్ అయిన కుప్పాల ధనుంజయ్ ఈ విధంగా గురువుగారు కోలాట బృందం దేవాలయానికి మైక్ సెట్ ఇవ్వడం గ్రామంలో అందరూ సంతోషించదగ్గ విషయమని చెప్పడం జరిగింది. అదే విధంగా గురువుఅందరికీ చక్కగా కోలాటం నేర్పించి ఆ గజ్జ పూజకు గురువుకి దక్షిణగా సమర్పించిన డబ్బులను ఈ విధంగా మంచి కార్యక్రమాలకు ఉప యోగించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొనడం జరిగింది. కార్యక్రమంలో గ్రూపు మేనేజర్ రాము, గ్రామస్తులుపిల్లలు పాల్గొన్నారు.



## ప్రజలకు పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన

స్వగ్రామంలో ప్రజాదర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం,మేజర్‌న్యూస్:** మండలం బోరెడ్డి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వ హిం చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరి ష్కారానికి తక్షణమే పలువురు అధికారులనుఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## భాజపా బలోపేతానికి టి.వెంకటరమణారెడ్డి సేవలు అమోఘం

– కొనియాడిన ఆ పార్టీ ముఖ్యనాయకులు – కూటమి నాయకుల సమక్షంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ అభ్యున్నతికి తరిగొండ వెంకటరమణారెడ్డి నిర్విరామ కృషి చేస్తున్నారని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు.ఆదివారం రామిరెడ్డిగారిపల్లె తన నివాసంలో కూటమి నాయకులు సమక్షంలో బిజెపి రూరల్ మండలం-1 అధ్యక్షులు తరిగొండ వెంకటరమణారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహా రెడ్డి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,బిజెపి నాయకులు భగవాన్,వరదా రెడ్డి నారద రెడ్డి,బండి ఆనంద్,జర్మన్ రాజు,భువనేశ్వరి సత్య,ఓసూరి కిరణ్ కుమార్,జనసేన నాయకులు దారం అనిత,దారం హరి ప్రసాద్,ఆపస్ రమణా రెడ్డి,గంధర్వ రెడ్డి,పసుపులేటి వరప్రసాద్, మహబూబ్ ఖాన్,నాగరాజు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో తరికొండ వెంకటరమణారెడ్డి క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని,కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తనదైన పాత్ర పోషిస్తున్నారన్నారు.పార్టీకి పలుహోదాలలో విశేషమైన సేవలందించారని,ప్రస్తుతం మదనపల్లి మండల రూరల్ అధ్యక్షులుగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు.భారతీయ జనతా పార్టీ బలోపేతానికి అలుపెరగని కృషి చేస్తున్న వెంకటరమణారెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తన ఆహ్వానం మేరకు పుట్టినరోజు వేడుకలకు హాజరై ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.బిజెపి ఆశయాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## టిడిపి రాయచోటి నియోజకవర్గం పరిశీలకులుగా పఠాన్ ఖాదర్ ఖాన్

– శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నాయకులు,కార్యకర్తలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** గ్రామస్థాయి నుండి తెలుగుదేశం పార్టీ మరింతగా బలోపేతం చేయడంమే లక్ష్యంగా నియో జకవర్గ, మండల స్థాయి పరిశీలకులను నియమించడం జరుగుతో ందని,ఇది ఎంతో శుభ పరిణామమని రాయచోటి నియోజకవర్గం పరిశీలుకులు, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్ పేర్కొన్నారు.ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన నియమకం పట్ల సిఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్,రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్,జిల్లా మంత్రి రాంప్రసాద్ రెడ్డి,మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,జిల్లా పార్టీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజులకు కృతజ్ఞతలు తెలిపారు.తెలుగుదేశం పార్టీ సంస్థాగతంగా బలోపేతమే లక్ష్యంగా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సూచనల మేరకు రాయచోటి తెలుగుదేశం పార్టీ పరిశీలకులుగా పనిచేయడం జరుగుతోందని తెలిపారు.పార్టీ అధిష్టానం నామీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి దోహదపడతానని తెలియ జేశారు. రాయచోటిలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి సూచనల మేరకు పర్యటించి కార్యకర్తలఅభిప్రాయాలనుసేకరించివాటిని,నియోజ కవర్గ, జిల్లా,రాష్ట్ర అధిష్టానం దృష్టికి తీసుకుని వెళ్ళడం జరుగుతుందని తెలిపారు.కష్ట కాలంలో పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు గుర్తింపు ఇచ్చి న్యాయం చేస్తామని చెప్పారు.రాయచోటిలో మంచి కమిటీలు నియమించడానికి చొరవ చూపిస్తామని వెల్లడించారు.

## సమాజసేవకు నిలువెత్తు ప్రతిరూపం డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి

– కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి రెండు యూనిట్ల రక్తదానం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మనిషికి శ్వాసించడం ఎంత అవసరమో,రక్తం కూడా అంతే ముఖ్యం.శ్వాస ద్వారా మనం పీల్చుకున్న ఆక్సిజన్‌ను గుండె,మెదడు, ఊపిరితిత్తులు,కిడ్నీతోపాటు అన్ని అవయవాలకు చేరవేసేది రక్తమే.పేదవారికి రక్తాన్ని దానం చేయడానికి ఎల్లప్పుడూ ముందు వుంటానని ఏబీసీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలియజేశారు. మదనపల్లి ముజీబ్ నగరకు చెందిన బాబ్‌జాన్ కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న సమయంలో మార్పిడికి చికిత్స జరుగుతోంది. అతనికి రెండు యూనిట్ల రక్తం అవసరమైన సమయంలో కుటుంబ సభ్యులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిని సంప్రదించడం జరిగింది.వెంటనే డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి రెండు యూనిట్ల రక్తం వారికి అదేవిధంగా చర్యలు చేపట్టారు.దీనికి స్పందించిన బాబ్‌జాన్ కుటుంబ సభ్యులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అడిగిన వెంటనే కాదనకుండా రక్తదానం చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు.రక్తదాత డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి కలకాలం ప్రజాసేవలో వుండాలని, ఆయన సేవలకు వెలకట్టలేమని,రక్తదాత సుఖీభవ అంటూ దీవించారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ పేదవారికి సేవ చేయడానికి ఎల్లప్పుడూ తాను సిద్ధంగా వుంటానని తెలిపారు.ప్రమాదాల్లో గాయాల కారణంగా, రక్తహీనత ఏర్పడినప్పుడు,మహిళల్లో కాన్పు సమయాల్లో రక్తం ఎక్కించాల్సిన పరిస్థితులు వస్తుంటాయని,ఇలాంటప్పుడే రక్తదాతల అవసరం ఏర్పడుతుందని వారికి తనను సంప్రదిస్తే తగినంత సాయం చేయడానికి ప్రయత్నం చేస్తానని వెల్లడించారు.ఒకరి రక్తదానం నుంచి మరో ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చునని అందుకే రక్తదానం మహాదానంగా పరిగణిస్తున్నారని జూన్ 14న రక్తదాన దినోత్సవం సందర్భంగా తనవంతు సేవచేయడం జరిగిందన్నారు.

# డియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 జె.ఎల్., జాగ్రఫీ



### వర్షం - నదులు

- వర్షం ఏర్పడటానికి ప్రధాన కారణం - జలచక్రం
- నీరు పల్లపు ప్రాంతాలలో ప్రవహిస్తూ నదులుగా ఏర్పడి తిరిగి సముద్రంలో కలుస్తుంది. ఈ ప్రక్రియ నిరంతరం జరగడాన్నే జలచక్రం అంటారు.
- భాష్పీభవనం : జల వనరుల నుండి నీరు ఆవిరిగా మారడం.
- ద్రవీభవనం : నీటి ఆవిరి తిరిగి నీరుగా మారటం.
- మేఘాలు : గాలి పై భాగంలో వేలాడుతున్న చిన్న చిన్న నీటి బిందువుల సమూహం.
- అవపాతం : గాలిలో తేమ వివిధ రూపాలలో నేలకు చేరటం.
- ఆర్ద్రత : గాలిలోకి చేరిన నీటి ఆవిరి.
- జెట్ స్ట్రీమ్ : ట్రోపో ఆవరణంలో వీచే వేడి రాశుల వలన అల్పపీడనం ఏర్పడుతుంది.
- ఎన్‌నినో : పసిఫిక్ మహాసముద్రంలో పెరూ తీరంలో అల్పపీడనం ఏర్పడును.
- లానినో : ఎల్‌నినోకు వ్యతిరేకంగా అధిక పీడనం ఏర్పడుతుంది.
- అభిసరణ : అనగా ఆ ప్రాంతానికి బయట నుండి గాలులు వీస్తాయి.
- అపసరం : అనగా ఆ ప్రాంతం నుండి బయటకు గాలులు వీస్తాయి.
- భూమి ఉపరితలంలో 71% పైగా నీరు ఆవరించి ఉన్నది.
- నది సముద్రానికి దగ్గరైనపుడు ఆ సమయంలో తనతో ఇసుకను, ఒండ్రును తీసుకెళ్ళలేదు. ఇవన్నీ ఆ ప్రాంతంలోనే మేట వేస్తాయి. దీనినే డెల్టా అంటారు. ఉదా. : గోదావరి డెల్టా, కృష్ణాడెల్టా
- బంగాళాఖాతంలో ఏర్పడే తుఫానులు జూన్-డిసెంబరు నెలల మధ్యలో సంభవిస్తాయి.
- కలుషిత నీరు త్రాగటం వలన కలరా, కామెర్లు వంటి అంటురోగాలు వస్తాయి.

కాలాలు

1. నైరుతీ ఋతుపవన కాలం : జూన్ - సెప్టెంబరు
2. ఈశాన్య ఋతుపవనకాలం : అక్టోబరు - నవంబరు
3. శీతాకాలం : డిసెంబరు - ఫిబ్రవరి
4. వేసవి కాలం : మార్చి - మే

- పశ్చిమ కనుమలు ఎత్తుగా ఉండడంలో నైరుతి ఋతుపవనాలు రెండుగా విడిపోతాయి. అవి 1. అరేబియా శాఖ 2) బంగాళాఖాతపు శాఖ.



- ఐటిసి 2 ప్రాంతం కర్కటరేఖ మరియు మకరరేఖల మధ్య కలదు. ఫలితంగా భారతదేశానికి ఋతుపవనాలు వస్తాయి.

**1. జన చక్రం అనగా**

1. ఒకసారి మాత్రమే సంభవిస్తుంది.
2. నిరంతర ప్రక్రియ కాదు.
3. చాలా అరుదుగా సంభవిస్తుంది.
4. ఒక నిరంతర ప్రక్రియ

**2. క్రింది వాటిని పరిశీలింపుము.**

ప్రతిపాదన (ఎ) : ఈశాన్య ఋతుపవనాల వలన తుఫానులు సంభవిస్తాయి.

కారణం (ఆర్) : బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనాల వలన.

1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఏ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఏ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం.

**3. గాలిలో తేమ, భూమిపై పడుటను ఈ విధంగా** పిలుస్తారు.

1. ఆర్ద్రత 2. హిమపాతము
3. అవపాతము 4. భాష్పీభవనము

**4. తుఫానులకు సంబంధించి సరియైనది?**

1. కాలానుగుణంగా సంభవించవు
2. కాలానుగుణంగా సంభవిస్తాయి.
3. వరదల సమయంలో భోజనం అతిగా చేయాలి
4. డయేరియా వచ్చినపుడు టీ త్రాగగూడదు.

**5. క్రింది వాటిని జతపరుచుము.**

| | |
|---|---|
| 1. ఆర్ద్రత | ఎ. గాలిలోకి చేరిన నీటి ఆవిరి |
| 2. ద్రవీభవనం | బి. నీటి ఆవిరి తిరిగి నీరుగా మారడం. |
| 3. మేఘాలు | సి. గాలి పై భాగములో వేలాడుతున్న చిన్నచిన్న నీటి బిందువుల సమూహం |
| 4. భాష్పీభవనం | డి. జలవనరుల నుండి నీరు ఆవిరిగా మారడం. |

1. 1-ఎ,2-బి,3-సి,4-డి
2. 1-డి,2-సి,3-బి,4-ఎ
3 1-బి,2-డి,3-ఎ,4-సి
4. 1-సి,2-డి,3-బి,4-ఎ

**6. వరద మైదానాలు ఇక్కడ ఏర్పడును.**

1. నది చివర ఒడ్డుపైన
2. సముద్రపు అంచున
3. నది మధ్య భాగంలో
4. నది ఒడ్డుకు, నది ప్రధాన కాలువకు మధ్య

**7. క్రింది వాటిని పరిశీలింపుము.**

ప్రతిపాదన (ఎ) : గోదావరి మరియు కృష్ణా నదుల వలన డెల్టాలు ఏర్పడుతున్నాయి.

కారణం (ఆర్) : నది సముద్రానికి దగ్గరైనపుడు నెమ్మదిగా ప్రవహిస్తుంది.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఏ)కు (ఆర్) సరైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఏ)కు (ఆర్) సరైన వివరణ
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**జవాబులు :** 1)4, 2)1, 3)3, 4)2, 5)1, 6)4, 7)2



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ

# SSC, RRB, PSC Police, Bank Exams — REASONING Mising Numbers

(Continued from last week...)

Q. 126, 64, 72, 171, ?, 6109.
Find the missing number ?
A) 748 B) 648
C) 948 D) 848 E) 628
Ans. : (A) 748.
Explanation :
$126 \times 0.5 + 1^3 = 63 + 1 = 64$
$64 \times 1 + 2^3 = 64 + 8 = 72$
$72 \times 2 + 3^3 = 144 + 27 = 171$
$171 \times 4 + 4^3 = 684 + 64 = 748$
$748 \times 8 + 5^3 = 5984 + 125 = 6109$

Q. 8,32,67, 115, 178, ?
A) 255 B) 249 C) 258
D) 261 E) 238
Ans. : 258
Explanation :
$8 + (5^2 - 1) = 8 + 25 - 1 = 8 + 24 = 32$
$32 + (6^2 - 1) = 32 + (36 - 1) = 32 + 35 = 67$
$67 + (7^2 - 1) = 67 + (49 - 1) = 67 + 48 = 115$
$115 + (8^2 - 1)$
$= 115 + (64 - 1) = 115 + 63 = 178$
$178 + (9^2 - 1) = 178 + (81 - 1)$
$= 178 + 80 = 258$

Q. Find the missing number :
218, 270, 333, 409, 500?
A) 722 B) 686 C) 712
D) 608 E) 618
Ans. : (D) 608
Explanation :
218 270 333 409 500 608
52 63 76 91 108
11 13 15 17

Q. 1944, 968, 480, 236, 114, ?.
Find the Missng number ?
A) 53 B) 60
C) 65 D) 70 E) 49
Ans. : (A) 53
Explanation :
1944/2 - 4 = 972-4=968
968/2 - 4 = 484 - 4 = 480
480/2 - 4 = 240-4=236
236/2 - 4 = 118-4 = 114
114/2 - 4 = 57-4
= 53 is missing number.

Q. 6, 25, 102, 411, 1648, ?
A) 2891 B) 3765 C) 6597
D) 5298 E) 4297
ANS. (C)
Explanation :
6x4+1=24+1=25
25x4+2=100+2=102
102x4+3=408+3=411
411x4+4=1644+4=1648.
1648x4+5=6592+5
=6597 is missing number.

Q. 2,10,70, ?, 10010, 170170.
Find the missing number :
A) 140 B) 560
C) 630 D) 420
E) 770
Ans. : (E) 770
Explanation :
2x5=10
10x7=70
70x11=770 is missing number
770x13=10010
10010x17=170170

Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College
(Autonomous),
Madanapalli



## రచనలకు ఆహ్వానం


పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ, టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# ప్రజలకు అండగా ప్రజల్లో మనిషిగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి



### మంత్రిని కలిసేందుకు అత్యధిక సంఖ్యలో వచ్చిన ప్రజలు

**రాయచోటి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి టిడిపి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి, వారిని ప్రత్యక్షంగా కలుసుకున్నారు. మంత్రిని కలిసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు క్యాంప్ కార్యాలయానికి హాజరై తమ సమస్యలను విన్నవించారు. ప్రతిఒక్కరిసమస్యనుఓపికతో విన్న మంత్రి , వాటి పరిష్కారానికి తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రజల్లో విశ్వాసం కలిగేలా, సానుకూల రాజకీయానికి ప్రతిబింబంగా ఈ కార్యక్రమం నిలిచింది.





## పేకాట స్థావరాలపై పోలీసులు మెరుపు దాడి : 1 లక్ష రూపాయలు స్వాధీనం



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** పేకాట స్థావరాలపై పోలీసులు మెరుపుదాడి చేసి 1,01800 రూపాయలు స్వాధీనం చేసుకున్న సంఘటన వెలుగు చూసింది,తంబళ్లపల్లె మండలం, కోటకొండ పంచాయతీ మండ్యంవారిపల్లి గ్రామానికి ఉత్తరం వైపు సుమారు 500 మీటర్ల దూరంలో చింతచెట్టు కింద జూదం ఆడుతున్నారు అనే సమాచారంతో తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్ ఎస్ఐ సి.ఉమామహేశ్వర రెడ్డి మరియు సిబ్బంది పేకాట స్థావరం పై మెరుపు దాడి చేసి పేకాట ఆడుతున్న 7 మందిని అరెస్ట్ చేయగా, ముగ్గురు వ్యక్తులు పారిపోయినారు. అరెస్ట్ చేసిన వారి వద్ద నుండి రూ. 1,01,800/- లను, 5 మోటర్ బైక్ లను మరియు 10 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.

## 32 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన మంత్రి మండిపల్లి

**రాయచోటి, మేజర్‌న్యూస్ :** రాయచోటిలోనీ మంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 32 మంది లబ్ధిదారులు వైద్య ఖర్చుల నిమిత్తం... రూ. 32,68,828/-విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించడం జరిగింది. చెక్కులు పంపిణీ సందర్భంగా వైద్య సహాయంఅందుకున్నరోగులప్రస్తుతఆరోగ్యపరిస్థితిని వారి యోగక్షేమాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నాను. నిరుపేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలియజేశారు.







## నిఖా వేడుకలలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం రాయచోటి పట్టణంలోని కేజి ఎస్ కాంప్లెక్స్ హాల్ నందు జరిగిన సయ్యద్ ఫయూమ్ నిఖా వేడుకలలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం..

### దాసరిపల్లి జయచంద్రారెడ్డి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు టిడిపి ప్రధాన కార్యాలయంలో సోమ వారం ఉదయం10 గంటలకు జరిగే గ్రీవెన్స్ కార్యక్రమానికి ఆరు మండలాలకు చెందిన ప్రజలు తమ సమస్యలపరిష్కారానికి రావాలని తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో నేటి కూటమి ప్రభుత్వంలో మంజూరైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందకపోయినా, రైతుల భూ రీసర్వే సమస్యలు, స్థానికంగా ప్రజలకు ఏర్ప డుతున్న సమస్యలు గ్రీవెన్స్‌లో తన దృష్టికి తెస్తే అప్పటికప్పుడే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం ధ్యేయంగా గ్రీవెన్స్ కార్యక్రమం జరుగుతోందని నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రజల సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి వారిని గ్రీవెన్స్ కార్యక్రమానికి హాజరయ్యేలా చైతన్య పరచాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

## అనారోగ్యంతో లోకసత్తా తంబళ్లపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మృతి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం లోక్ సత్తా అసెంబ్లీ అభ్యర్థిగా రెండుసార్లు పోటీ చేసిన శ్రావణ కుమార్ కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజకీయాల్లో కల్మషం లేని వ్యక్తిగా, అందరివాడుగా శ్రావణ్ కుమార్ గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. మాజీ ఐఏఎస్ జయప్రకాష్ నారాయణ్ ఆశయాలను ఆయన ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారన్నారు. అధికారంలో లేకపోయినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేశారని తెలిపారు. శ్రావణ్ కుమార్ మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## తవ్వేసిన హంద్రీనీవా కాలువ : ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**సంబేపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దేవ పట్ల పంచాయతీ కుమ్మరపల్లి దగ్గర ఉన్న హంద్రీనీవా కాలువను తవ్వేసి బ్రిడ్జిని నిర్మించుకున్న అలాగే వదిలేశారు దీంతో రైతులు ప్రయాణికులు దేవ పట్ల నుంచి చిన్న మండెంకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికే ఈ కాలువ తవ్వి సుమారు ఐదు సంవత్సరాలు దాటిపోయింది అయినా పట్టించుకునేవారు లేరు చిన్నమండెం వెళ్లాలంటే సుమారు నాలుగు కిలోమీటర్లు దారిమళ్ళీవెళ్లాల్సినపరిస్థితి నెలకొందని ప్రయాణికులు చెబు తున్నారుఈ



రహదారి గుండా నిత్యం వాహనాల సంఖ్య లద్దీగా ఉంటుంది దేవపట్ల నుంచి చిన్నమండెం వెళ్లా లంటే రాయచోటికి వచ్చి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు చెబు తున్నారు సంబంధిత అధికారులు గుత్తేదారుకు తెలియజేసి పనులను త్వరగా పూర్తి చేయించాలని పలు కోరుతున్నారు.


## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664